

‘జయ’ ప్రభంజనం

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 19 మే, 2024 | పేజీలు : 4

## నాణ్యమైన కరెంటు
# సరఫరా అందించాలి



### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/ఆలేరు :** కరెంటు షాటేజ్ ఎమైన వుందా రైతులకు ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలేరు మండల విద్యుత్ ఏఈని శనివారం అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సబ్ స్టేషన్‌ను సందర్శించి అధికారులను కరెంటు పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం విద్యుత్ ట్రాన్సఫార్మర్‌ల చుట్టు కరెంటు షాక్ రాకుండ ప్లాస్టిక్ కంచెలు ఏర్పాటు చేయించాలని, అలాగే వెంటనే ఐరన్ స్థంభాలు తొలగించి సిమెంట్ స్థంభాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా కరెంటు సరఫరా, నాణ్యమైన కరెంటు అందించడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి
# తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా ఎస్‌పి రాహుల్‌హెగ్డే



**ప్రజాపక్షం/సూర్యాపేటః** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమనిబంధనల పరిధి దాటకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఎన్నికల ప్రవర్తన నియయావళి ప్రకారం సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్ద న్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయడం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని అన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్ట్‌లు పెట్టరాదని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.

# యూనిఫామ్ డ్రెస్సులు సిద్ధంగా ఉంచాలి



### కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల పునఃప్రారంభం జరిగే జూన్ 12 నాటికి యూనిఫామ్ డ్రెస్సులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ మండల పరిషత్, జిల్లా పరిషత్ హైస్కూళ్లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు.త్రాగునీరు ఏర్పాట్లు, టాయ్లెట్స్, విద్యుద్దీకరణ, తరగతుల మరమ్మత్తు ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి మౌళిక వసతులు కల్పించి విద్యార్థులను కొత్త విద్యా సంవత్సరంలోనికి ఆహ్వానించాలని ఆదేశించారు. మల్లాపురంలో విద్యార్థులకు డ్రెస్సులు కుడుతున్న స్వయం సహాయక మహిళా సంఘం వారి మహాలక్ష్మి కుట్టు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. జిల్లాలో 673 ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూరిబా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు 51,848 మంది విద్యార్దినీ విద్యార్థులకు స్టిచింగ్ కోసం అన్ని మండల కేంద్రాలకు యూనిఫామ్ క్లాత్ పంపించామని చెప్పారు. 541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్ డ్రెస్సులు కుట్టించి పాఠశాలలు ప్రారంభమయ్యే జూన్ 12 నాడు విద్యార్థులకు అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఏం.ఏ.కృష్ణన్ , జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వైష్ణవి, మండల పరిషత్ హైస్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సంధ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# చూపుడు వేలును పరిశీలించి ఇంకును పెట్టాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్‌:** రాష్ట్రంలో ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించడం వలన ఓటరుకు ఎడమచేతి చూపుడు వేలుపై ఇది వరకే ఇన్ డిలేబుల్ ఇంక్ పెట్టడం జరిగిందని మరల ఈ నెల 27న జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్నందున ఆ ఎన్నికల్లో పాల్గొనే పట్టభద్రులు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటువేసి ఉన్నట్లయితే అట్టివారికి చూపుడు వేలుకు బదులుగా మధ్య వేలుకి ఇండెలిబుల్ ఇంకు సిరా గుర్త పెట్టాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి 49 కె ప్రకారం వేలు నియమం మిస్ అయినట్లయితే 1961 వర్తింపజేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. ప్రొసిడింగ్ అధికారి లేదా పోలింగ్ అధికారి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అప్పుడు ఓటరు యొక్క




ఎడమ చూపుడు వేలును పరిశీలించి ఇంకును పెట్టాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల కౌంటింగ్ విధులను
# జాగ్రత్తగా నిర్వహించాలి



మెయిన్‌లో...

# జెఎన్‌టియుహెచ్ విసిగా బిసిలకు అవకాశం కల్పించాలి



ప్రజాపక్షం / మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్రంలోని పది యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన వీసీలను ఏర్పాటు చేస్తున్న సంద ర్భంగా సామాజిక న్యాయం పాటించి జానాభాలో 55శాతంకు పైనా ఉన్న బీసీలకు ఐదు యూనివర్సిటీలకు వీసీలుగా నియమించాలని కోరుతూ శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖను రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల విష యంలో కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిం దని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి నీతి, నిజాయితీ కలిగిన వారిని వీసీలుగా నియమించి విశ్వ విద్యాలయాల ప్రతి ష్టను కాపాడాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి

ప్రజాపక్షం/చండూరు : మే 27న జరుగు వరం గల్ ,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిగెల దుర్గ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ధర్మ జమాజ్ పార్టీ నాయకులు ఇరిగి రాజీవ్ విజ్ఞప్తి చేశారు. బీసీ ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరా టాలు నిర్వహించే ప్రజా గొంతుక బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బింగి మహేష్ అన్నారు శనివారం మండలంలోని తొండలవాయ్ గ్రామంలో యువ తకు క్రికెట్ కిట్ ను పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు స్నేహ భావం పెరుగుతోంది అన్ని తెలిపారు.. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కుశల్ రెడ్డి,బెల్లి స్టాలిన్ తదితరులు ఉన్నారు.

# సాయిబాబా మందిర వార్షికోత్సవం

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణం లోని సాయి నగర్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 11వ వార్షికోత్సవం సందర్భంగా కాగడ హారతి, విగ్నేశ్వర పూజ, మూలవిరాట్ సాయిబాబా కు పాలాభిషేకం, అలంకరణ దివ్యద ర్శనం తీర్థ ప్రసాద వితరణ, భక్తులకు అన్న ప్రసాద వితరణ, రాత్రి పల్లకి సేవా కార్యక్రమాలు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బుర్రి భూపతిరెడ్డి మాట్లాడుతూ మంది రంలో గోమాత పూజ భవాని రామలింగేశ్వర స్వామికి అభిషేకములు సరస్వతీమాతకు అభిషేక ములు జరుగుచున్నవని, ఈ వార్షికోత్సవం సంద ర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌరె సుదర్శన్ రెడ్డి,కార్య నిర్వహణ అధ్యక్షులు సిరిగిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి కోటిరెడ్డి, కోశాధికారి బుర్రి వెంకటరెడ్డి, కాసర్ల నిర్మల,భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బాబా దర్శనం చేసుకున్నారు.

# ప్రజలను దోపిడి నుండి విముక్తి చేసేది కమ్యూనిస్టులే



ప్రజాపక్షం/ఆలేరు : ప్రస్తుత వ్యవస్థను మార్చేది ప్రజ లను దోపిడి నుండి విముక్తి చేసేది ఒక కమ్యూనిస్టు విప్లవ కారులతోనే సాధ్యమని సిపిఐ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు జనార్ధన్ మాండరీ డేవిడ్ కుమార్ అన్నారు. శనివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ ధర్మాన రాష్ట్ర నాయకులు జనార్ధన వర్ధంతి సందర్భంగా వారి చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, సీత, పద్మ, సుదర్శన్, రాఘవరెడ్డి, సుగుణమ్మ, పందిరి మల్లయ్య, సత్యనారాయణ స్వామి, ఉదయ్, కొమురయ్య, శ్రీని వాస్, మార్కండ రామచంద్రు, రాములు, బిక్షపతి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు అనుగుణంగా వైద్యసేవలు అందిస్తాం



ప్రజాపక్షం / మిర్యాలగూడ : జిల్లాలో ఏరియా ఆసు పత్రిలకు వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సేవలు అందిస్తామని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం పట్ట ణంలోని ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులను వైద్య సేవలను అడిగి తెలుసుకోని మాట్లాడారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా మరో వంద పడకల ఆసుప త్రిని నిర్మిస్తున్నామని, రోగులకు ఎముకల ఆపరేషన్లతో పాటు కంటి, ప్రసూతి, శిశు వైద్యం అందిస్తున్నామ న్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల సూపరిండెంటెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఆయన వెంట డీసీహె చ్ఎస్ మాతృనాయక్, సూపరిండెంటెంట్ శ్రీనివాస్‌సమ రథ్, రంగయ్య, రాంబాబు తదితరులు ఉన్నారు.

# సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/ చౌటుప్పల్ : వర్షకా లంలో నేపధ్యంలో ప్రభుత్వ ఆసుప త్రులోని వైద్య సిబ్బంది అందుబా టులో ఉండాలని తెలంగాణ వైద్య విధానపరిషత్ రాష్ట్ర కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. చౌటుప్పల్ లోని సిహెచ్‌సిలో యాదాద్రి భువన గిరి జిల్లా సిహెచ్‌సిల సూపరిండి ంట్ల సమావేశం నిర్వహించారు.అదే విధంగా ఆరోగ్య కేంద్రాన్ని శని వారం సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రోగులను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకు న్నారు.సిహెచ్‌సి లోని అన్ని వార్డులను పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో అందిస్తున్న చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసు పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విలే కరులతో మాట్లాడుతూ వాన కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు సిజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.చౌటుప్పల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను సూపరిండెంట్ డాక్టర్ అలివేలు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్ననాయక్,చౌటుప్పల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అలివేలు,రామన్నపేట సూపరిండేంట్ డాక్టర్ వీరన్న,ఆలేరు సూపరిండెంట్ డాక్టర్ స్వప్న,డాక్టర్ రాజగోపాల్ పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : జిల్లాలో ఈదురు గాలు లతో పడుతున్నా వర్షాల దృష్ట్యా వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి చందన దీప్తి తెలి పారు. ప్రయాణ సమయంలో రోడ్లపై వర్షం నీరు చేరడం వల్ల వాహనాలు అదుపు తప్పి రోడ్డు ప్రమా దాలు జరిగే అవకాశం ఉన్నది.కాబట్టి వాహనాలు అతి వేగంగా నడపవద్దు అని అన్నారు.వర్షం పడే సమ యంలో ప్రయాణాలు చేయకుండా వీలైతే వాయిదా వేసుకోవాలి. వాతావరణ తడిగా ఉన్నందున కరెంట్ స్థంబాల వద్దకు వెళ్ళ కుండా ఉండాలని అన్నారు.అలాగే ఈదురు గాలులు బాగా వీస్తున్న క్రమంలో వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు వర్షం పడే సమయంలో బారి వృక్షాల కింద నిలప డకూడదా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100 కి కాల్ చేయాలన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి



ప్రజాపక్షం/గుండాల : నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అత్య ధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్ శనివారం పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్స రాల కాలంగా గత ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలు కోసం ప్రశ్నించే గొంతుకగా రాజీపడకుండా, కేసులకు బెదరకుండా ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపిం చాల్సిన బాధ్యత పట్టభ ద్రులపై ఉందని అన్నారు. ప్రజల పక్షాన యువత పక్షాన నిలబడి వారి సమస్యల పరి ష్కారం కోసం నిరం తరం తాపత్రయపడిన ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న మండలిలో ఉంటే నిరుద్యోగ సమస్యపై గళం విప్పి నిరుద్యోగులకు అండగా ఉంటారని కావున పట్టభద్రులు తీన్మార్ మల్ల న్నను గెలిపించాలని కోరారు.

# నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి



ప్రజాపక్షం/చండూరు : అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు నాన్య మైన పౌష్టికరమైన ఆహారంను అందించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సక్కుబాయి అన్నారు. ప్రతి శనివారం నిర్వ హించే న్యూట్రిషన్ హెల్త్ డే సందర్భంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఒకటి, రెండు,6వ అంగన్వాడీ సెంటర్లను, మరియు మండల పరిధిలోని ఉడుతలపల్లి అంగన్వాడీ సెంటర్‌ను మహిళ శిశు సంక్షేమ అధికారి మునుగోడు సిడిపిఓ కవిత తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ అంగన్వాడీ సెంట ర్‌లో పిల్లలకు, గర్భినీలకు , చిన్న పిల్లల తల్లులకు నాన్యమైన పౌష్టికరమైన ఆహారంను అందించాలని అన్నారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించడం జరి గింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో ఆర్డీనేటర్ సతీష్ , ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ శారద, ఆయాలు ఎల్లమ్మ,మునిషా, సంధ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో గురువారం రాత్రి హైదరా బాద్ నాగార్జున సాగర్ 147 జాతీయ రహదారి పక్కన ఒక హోటల్లో భోజనం చేసి రోడ్డు దాటుతుండగా నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి గ్రామానికి చెందిన సంకెళ్ళ నారాయ ణ(65)ను కారు ఢీకొట్టింది. చికిత్స నిమిత్తం నారాయణను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబా ద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శని వారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమా రుడు సంకెళ్ళ బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి

ప్రజాపక్షం/డిండి : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన కన్యకాపరమే శ్వరి జయంతి వేడుకలు మండల కేంద్రంలోని చిన్నకేశవ స్వామి ఆలయంలో వాసవి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు వాసవి మాతకు అభి షేకం నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొని ప్రసాదాలు పంచుకున్నారు. ఆలయ పూజారి దొంతు శంకరయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు జూలూరు పద్మ, కాసం లలితమ్మ, గాదె అన సూయ, చంద్రకళ, రత్నకుమారి, సంధ్య, ప్రసన్న, మమత, శోభ, జ్యోతి, ప్రశాంతి, సువర్ణ, లక్ష్మీ , సంధ్య, మాధవి, పద్మ, స్వప్న, లక్ష్మమ్మ, కేశవులు, పరమేశ్వర్, విజయ్, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే సర్టిఫికెట్స్ అందజేత



ప్రజాపక్షం/డిండి : జికే మాస్టర్ ఫోటో ఖాన్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక టీఎస్ మోడల్ స్కూల్ లో డిండి పట్టణానికి చెందిన విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌కు మహబూబ్‌నగర్ గ్రాండ్ మాస్టర్ కృష్ణయ్య, సినియర్ ఎగ్జామినర్స్ శివకుమార్ ఆధ్వర్యంలో గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో సుమారు 40 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా బెల్ట్, సర్టిఫికెట్స్‌ను అందజేయడం జరిగింది. గ్రాండ్ మాస్టర్ మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు జరుగుతుందని నేటి సమాజంలో బాలి కలు, మహిళల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొవాలంటే కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సినియర్ మాస్టర్ గోపీనాయక్, లక్‌పతి విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయానికి సీలింగ్‌ఫ్యాన్ బహుకరణ



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలోని శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి వారి దేవాలయానికి గోపాలపురం గ్రామానికి చెందిన పొదిలా వెంకటేశ్వర్లుఆది లక్ష్మీ దంపతులు సిలింగ్ ఫ్యాన్‌ను శనివారం ఆలయ అర్చకులకు అందచేశారు.కార్యక్రమంలో అర్చకులు ముడుంబై మనోహరచార్యులు, ఆలయ సిబ్బంది కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి



ప్రజాపక్షం/నేరేడుచర్ల : పట్టణంలో వాసవివనితా క్లబ్‌లు ఆద్వర్యంలో వాసవిమాత జయంతిని శనివారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు.అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. కొత్త లక్ష్మణ్‌పద్మ దంపతులు విరాళంగా ప్రసాదాలతో పాటు చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, వీరవల్లి శ్రీలత, గెల్లి నరసింహారావు, జూలూరు అశోక్, తాళ్లూరు శ్రీనివాస్, గెల్లి లక్ష్మీప్రసన్న, చెరుకు కవిత, రాచకొండ శ్రీనివాసరావు, గెల్లి మహాలక్ష్మీ, కందిబండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీ మృతి

ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్ : ఉపాధిహామీ పనులు చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి ఉపాధిహామీ కూలీ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సపావత్ తండా గ్రామ ఆవాసం జేతునాయక్ తండాలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, ఉపాధి కూలీలు తెలిపిన



వివరాల ప్రకారం జేతునాయక్ తండాకు చెందిన రమావత్ సేవానాయక్ (65) తండాలోని చెరువులో జరుగుతున్న చెరువు మట్టి పూడికతీత పనులకు వెళ్లి కూలీలతో కలసి ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి కూలీలు వెంటనే సేవానాయక్‌ను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగావైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే సేవానాయక్ మృతి చెందినట్లు నిర్ధారించారు.ఉపాధిహామీ కూలీలు పనులు చేస్తూ మృతిచెందిన సేవానాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కామ్రేడ్ కొనతం బక్కారెడ్డి ఆశయాలను సాధిద్దాం



ప్రజాపక్షం/మోత్కూర్ : కామ్రేడ కొడతంభక్కా రెడ్డి ఆశయాలను సాధించాలని, సిపిఐ జిల్లా సహా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మోత్కూరు పట్టణంలోని కేఆర్ భవన్ లో కామ్రేడ కొనతం బక్క రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బక్కారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్క రెడ్డి విద్యార్థి దశ నుండే ఉద్యమాలకు ఆకర్షితుడై విద్యార్థి సంఘం నాయకుడిగా యువజన సంఘం నాయకుడిగా అంచలంచలుగా ఎదిగిన నాయకుడని వారన్నారు. మోత్కూరు తాలూకా కార్యదర్శిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యునిగా రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా పనిచేసే చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంత రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వారి ఆశయ సాధన కోసం మనమందరము కమ్యూనిస్టు పార్టీ బలోపోవడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మోత్కూరు మండల కార్యదర్శి అనెపు వెంకట్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య మోత్కూరు పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్ చేనేత సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య పెండెం వెంకటేశ్వర్లు తాడూరు లక్ష్మీ నరసయ్య నిలిగొండ అశోకు గొలుసుల యాదగిరి కడమంచి వీరస్వామి అన్నెపు కిష్టయ్య గంధ మల్ల అంజయ్య ఎండి అబ్బాస్ అలీ అన్నపురెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గీతాకార్మికుడి కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ చేయూత

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : పిడుగుపాటు మృతి చెందిన గీతాకార్మికుడి కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కానా) ఆధ్వర్యంలో ఆర్థికంగా చేయూతనందించారు. కనగల్ మండలం గడ్డం వారి ఎడవల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తలారి ఊషయ్య ఇటీవల పిడుగు పడి తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందడు. పేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడి సంబంధించిన వివరాలు బల్గూరి వెంకన్న ద్వారా తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయాన్ని మంజూరుచేశారు. శనివారం కానా స్థానిక వాలంటీర్లు నాతి పాండు, బల్గూరి వెంకన్న, నాతి గణేష్ , గ్రామ గీతకార్మికుల అధ్యక్షుడు కర్నాటి పెద్ద గిరి,



గౌని బిక్షం గౌడ్ ద్వారా బాధితుని భార్య తలారి గౌరమ్మకు శనివారం ఎడవెల్లి గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాపతినిధులు, ఇతరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి, ముందుకి వచ్చి సహాయం వారిని అభినందించారు.

## ఎరువులు, విత్తనాలను సబ్సిడీతో అందించాలి

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : రైతులకు వానాకాలం పంటల సాగుకు పచ్చిరొట్టె ఎరువులు, విత్తనాలను సబ్సిడీతో అందజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార శ్రీను కోరారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలతో పాటు వడ్లగింజలు, పెసర్లు, కందులు, మినుములు, వేరుశనగలు, రైతులకు అవసరమయ్యే విత్తనాలు సకాలంలో రైతులకు సబ్సిడీ తో తొలకరి వర్షాలు పడుతుండడం వల్ల అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రైతులకు మాత్రమే అందజేస్తున్నారని, నకిరేకల్ వ్యవసాయ అధికారులు తక్షణమే చొరువ తీసుకొని రైతులకు సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందచేయాలని, నకిరేకల్తో పాటు పలు ప్రాంతాలలో అగ్రికల్చర్ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించడం సరికాదన్నారు.

## విద్యార్థికి ఉచితంగా యూనిఫామ్ అందచేత

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జూన్ 5వ తేదీ కల్లా ఉచితంగా ఒక జత యూనిఫామ్ అందచేయనున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు.శనివారం జమ్మిగడ్డలో గల గోపాలపురం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.2255 మంది పిల్లలకు యూనిఫామ్ కుట్టి అందచేయనున్నట్లు ఏపిడి రామ్‌సురేష్ కలెక్టర్‌కు తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు చేసిందని, ఎస్‌హెచ్‌జి మహిళల ద్వారానే స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని వలన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారనే ఉద్ధేశంతో ప్రభుత్వం మహిళా స్వయం శక్తి ద్వారా పిల్లల యొక్క యూనిఫామ్‌ను కుట్టించడం జరుగుతుందన్నారు.దీని వలన మహిళలు ఉపాధి కొరకు బయటకు వెళ్లే అవసరం లేకుండా మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందరూ సద్వినియోగం చేసుకుని నాణ్యమైన మెటిరియల్ వాడుతూ యూనిఫామ్ కుట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రంలో యూనిఫామ్ కుడుతున్న ఫాజియా, అన్నపూర్ణలతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంతమంది ఉపాధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 53,234 విద్యార్థులకు జూన్ 12 నాటికి రెండు జతలు యూనిఫామ్ 1,06,468 యూనిఫామ్స్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డివో మధుసూధన్‌రాజు, అడిషనల్ డిఆర్డీవో సురేష్, డిపిఎం ఆంజనేయులు, ఏపిఎం వెంకయ్య, సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/నల్లగొండటౌన్ : బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు శనివారం పట్టణంలోని వీటి కాలనీలోని తన నివాసంలో పార్టీ శ్రేణులు,అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పలువురు బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మాదగాని శ్రీనివాస్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. రానున్న కాలంలో పార్టీలో, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవనందించాలని కోరారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో శనివారం ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన వాసవి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తులు కుంకుమార్చన, అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఊరే జనార్ధన్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కామిశెట్టి పాండరయ్య, తెరటిపల్లి బుచ్చిరాములు, సోమ జగన్, విఠల్, బూర్గు కుమార్, మిర్యాల శ్రీనివాస్, పాంపాటి శ్రీధర్, హరిప్రసాద్, దొడ్డి మధు, పూజారి నాగార్జున శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత జయంతి వేడుకలు



ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బజ్జూరి నాగరాజు, ఆల్టా డైరెక్టర్ ఇమ్మడి దశరద, సత్యనారాయణ, బాలరాజు, రమేష్, యాదగిరి, గణేష్, సుధాకర్, శ్రీనివాస్, లింగమూర్తి, కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమేందర్రెడ్డిని గెలిపించాలి

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, కేరళ ఇన్చార్జీ గోలి మధుసూదన్రెడ్డి కోరారు. శనివారం నల్గొండలోని 18, 19 వార్డులలో పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి పగిడి మహేష్తో కలిసి పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞులైన పట్టభద్రులు దేశ రక్షణ, భద్రతతో పాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ప్రధానిగా నరేంద్ర మోడీ తీసుకొచ్చిన పథకాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అభ్యర్థికి ఓటేయాలన్నారు. గత పదేళ్లలో భారత దేశాన్ని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపే విషయాన్ని గమనించాలని కోరారు. బీజేపీతోనే నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పగిడి మహేష్, ఉపాధ్యక్షులు మంగిలిపల్లి కిషన్, కంచనపల్లి రవికుమార్, నారగోని వెంకన్న, అన్నిమళ్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కన్యకా పరమేశ్వరి జయంతోత్సవం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** సురేంద్రపురి సమీపంలోని వాసవి నిత్యాన్నదాన సత్రము వృద్ధాశ్రమం ట్రస్ట్ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయము అమ్మవారి మూలవిరాట్ విశేష పంచామృత అభిషేకములు సామూహిక కుమార్చన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు ఐత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, కోశాధికారి బీల విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వాసవి మాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,సామూహిక కుంకమార్చనలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులు సేవించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, అయ్యప్ప దేవాలయ చైర్మన్ కాంశెట్టి భాస్కర్,కౌన్సిలర్ కాంశెట్టి శైలజ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ వెన్‌రెడ్డి సంధ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఊర కృష్ణమూర్తి, దాచపల్లి శ్రీనివాస్, నాంపల్లి అంజయ్య, కటికం ప్రవీణ్, నాంపల్లి రమేష్, సత్యనారయణ,కాంశెట్టి చంద్రశేఖర్, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## దుర్గాప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్‌ను గెలిపించుకోవాలని. విద్యార్థుల సమస్యలపై పోరాడే వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ మహారాజ్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్నటువంటి బీసీ,ఎస్సీ,ఎస్టీ పట్టబద్దులారా మే 27న జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ధర్మ సమాజ పార్టీ నుంచి ఉన్నత విద్యావంతుడు ప్రజల సమస్యల పట్ల నిరంతరం కొట్లాడి మహనీయులైనా ఫూలే, అంబేద్కర్,కాన్షీరాం అడుగుజాడల్లో పది సంవత్సరాల నుంచి బహుజన గుండెల్లో జ్ఞానాన్ని నింపుతూ ఉన్నతంగా వెళుతున్నటువంటి ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ నెం.11 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కొప్పు సంజీవ్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయాన్ని ఉన్నత విద్యావంతులు అందరు అర్థం చేసుకొని ఉద్యోగులు, విద్యార్థులు సామాన్యులు ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాలంటే అగ్రవర్ణ పార్టీల మద్యానికి, డబ్బులకు, మాయమాటలకు ప్రలోభాలు పడొద్దు అని, మన ఓటు మనం వేసుకొని ఈ రాజ్యాంగ పరిషత్ లో స్థానం సంపాదించుకోవాలని తెలియజేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న గెలుపు ఖాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమనీ గ్రాడ్యుయేట్‌ల పూర్తి మద్దతు ఆయన వైపే ఉన్నారని పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలుపుతూ త్వరలో జరగనున్న నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాకర్షణ సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారని చెప్పారు. బిఆర్ఎస్ బిజెపి పాలనను వైఫల్యాలను తనదైన శైలిలో నిత్యం ఎండగడుతూ అత్యంత ప్రజాధరణతో నిరుద్యోగుల పట్టభద్రుల వైపు నిలిచి నిత్యం పోరాటం చేస్తూ ప్రజా మనసులను గెలిచిన నాయకుడిగా నిలిచాడని అన్నారు. గత ప్రభుత్వాలు ఆయనను భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ వాటన్నిటికీ ఎదురు నిలిచి పోరాడిన నాయకుడని పేర్కొన్నారు. అధికార పార్టీ అభ్యర్థి కాబట్టి మొదటి ప్రాధాన్యం ఓటు వేసి ఆయనను శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు అనుకూలంగా ఉండి మేలు జరుగుతుందని అభివృద్ధి సాధ్యమవుతుందని గెలిచే వ్యక్తి మల్లన్నకు ఓటు వేయండని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి సీటును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమాను వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం శేఖర్ రెడ్డి ఎల్లయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకత, ఆవిష్కరణలపై 3వ అంతర్జాతీయ సదస్సు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీ 2024 మే 17 నుండి 18వ తేదీ వరకు పరిశోధనలో సృజనాత్మకత మరియు ఆవిష్కరణలపై 3వ అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్ లో నిర్వహించారు. సిడిఏసి, సెంటర్ హెడ్, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డాక్టర్ లక్ష్మీ ఈశ్వరి ముఖ్య అతిథిగా హాజరై వివిధ రంగాలలో పరిశోధనలో సృజనాత్మకతను చేర్చడం, సిడిఏసి యొక్క విధుల గురించి నొక్కిచెప్పారు. మాజీ డైరెక్టర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ విశ్వనాథ్ నాయక్, ఇంజనీరింగ్ మరియు అనుబంధ రంగాలలోని సమస్య పరిష్కార సాంకేతికతలను గురించి వివరించారు. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీ ఛాన్సలర్, డాక్టర్ రూపా వాసుదేవన్ వినూత్న ఉత్పత్తులు, ప్రక్రియలకు దారితీసే ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల గురించి ప్రతినిధులకు వివరించారు. ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి ప్రతినిధులకు స్వాగతం పలికారు. విద్యార్థులు, అధ్యాపకులలో పరిశోధన, ఆవిష్కరణలను బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం ఎలా ప్రోత్సహిస్తుందో వివరించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలు, విదేశాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఉత్తమ పేపర్ ప్రజెంటర్లకు అవార్డులు, ప్రతినిధులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## నూతన ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటు హర్షనీయం

**ప్రజాపక్షం/భువనగిరి :** జూన్ 12న కొత్త విద్యా సంవత్సరం (2024–25) ప్రారంభంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఏర్పాటైనటువంటి 21 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ధర్మ టీచర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్ స్వాగతించారు. విద్యా హక్కు చట్టం ప్రకారము ప్రతి ఆవాస ప్రాంతానికి ఒక కిలోమీటర్ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల(1 నుండి 5వ తరగతులు) ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం అమలు చేయడం హర్షించదగిన విషయం అన్నారు. ఇది ఆయా



గ్రామ పంచాయతీలలోని విద్యార్థులకు తీపికబురని తెలిపారు. నూతనంగా కేటాయించిన పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి, ప్రతి పాఠశాలకు కనీసం ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులను కేటాయించాలని, పక్కా భవనంలో తరగతులు నిర్వహించాలని, గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన ఉపాధ్యాయ సమస్యలు అన్నింటిని క్రమక్రమంగా పరిష్కరించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వం పెద్దన్న పాత్రను పోషించాలని అన్నారు. దీనిపై ప్రభుత్వ పెద్దలు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్‌కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని జనంపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పది నిమిషాల్లోనే నూతన ఖాతాలను తెరవడంతోపాటు ఎటువంటి డిపాజిట్ లేకుండా లాకర్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 1 గ్రామ్ గోల్డ్‌కుకు రూ.50వేల లోన్ ఇవ్వడం జరుగుతుందని, బంగారం తాకట్టుకు రూ.20లక్షల వరకు లోన్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. దీంతోపాటుగా భూమి తనకాపై, విద్యార్థుల పై చదువులకు, కోళ్ల పెంపకం, డెయిరి ఫార్మ్, ట్రాక్టర్, తోటల పెంపకం, హౌసింగ్ లోన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాంకులో లోన్ పొందిన రైతులు క్రాప్ లోన్లను రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాంబయ్య, సంఘ కార్యదర్శి జంగారెడ్డి, సిబ్బంది హనుమంతు, శ్రీనివాస్, సాలయ్య, లింగస్వామి, బాలయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆరెస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షం బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుంది కాబట్టి పట్టబద్రులంతా ప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, కార్మిక విభాగం మండల సెక్రెటరీ జనరల్ కదిరి నవీన్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శిలు పంజాల రాజు, కూరెళ్ళ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆలేరుకు కేటిఆర్ రాక

**ప్రజాపక్షం/ఆలేరు:** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్‌ఏ కల్వకుంట్ల తారక రామారావు నేడు ఆలేరుకు రానున్నారని శనివారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ తెలిపారు. ఇమ్మడి నరసింహారెడ్డి గార్డెన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించనున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎంఎల్‌ఏ గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌లతో పాటుగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి హాజరు అవుతున్నట్లు చెప్పారు.

## అమ్మ ఆదర్శ పనులను వేగవంతం చేయాలి

### జడ్‌పి సిఇఒ శోభారాణి

**ప్రజాపక్షం/బీబీనగర్:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జూన్ 10 లోపు పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సిఈవో ఎన్.శోభారాణి



అన్నారు. బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడివో కె.శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో నాగవర్ధన్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షించారు. మండలంలో 36 పాఠశాలలలో మంజూరు అయిన డ్రింకింగ్ వాటర్, గదుల మరమ్మతులు, మరుగుదొడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అన్ని పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బీబీనగర్‌లోని ఉర్దూ మీడియం స్కూల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. సిఆర్పిలు, సిసిఎస్‌లు, ఏఈలు, ఎంఎన్‌వోలు ఉన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన గూడూరు నిఖిల్ రెడ్డి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇటీవల జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో మండలం నుండి ఎంపీ అభ్యర్థికి మెజార్టీ వస్తుందని ఆయన శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు గూడూరు నిఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు విలేకరులకు తెలిపారు.

## పారిశుద్ధ్యం ఏదీ...!

### ప్రజారోగ్యం వారికి పట్టదా



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపల్ కేంద్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం 90 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నాలుగు సంవత్సరాల కింద నిర్మించి సంవత్సరం కింద ప్రారంభించారు. ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది సంవత్సరం నుండి డబుల్ బెడ్ రూమ్ మొహం చూడడానికి నిరాకరిస్తున్నారు. రెండు నెలలు విద్యుత్ లేకపోవడం బాధాకరం, దానికి తోడు ఇండ్ల పక్కడ ఉన్నటువంటి మోరీలలో చెత్త తీయకపోవడం వల్ల దుర్వాసన వస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ కమిషనర్ ఈ విషయంపై స్పందించి వెంటనే మున్సిపల్ సిబ్బంది చేత చెత్తను తొలగించి మోరీలు తీయాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## పున్న కైలాష్‌ని కలిసిన దంటిక అశోక్ యాదవ్



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఉద్యమ నేత మునుగోడు నియోజకవర్గం పున్న కైలాసనేతను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తారన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి కావడం ఖాయం అన్నారు.